# దివ్యవనాలు - విశిష్టత 12



జె. వేణిమాధవి
నేచురలిస్ట్

*(గత సంచిక తరువాయి)*

**ఓం నమో భగవతే మహా సుదర్శన వాసుదేవాయ ధన్వంతరయే
అమృతకలశ హస్తాయ సర్వ భయ వినాశాయ సర్వరోగ నివారణాయ॥
త్రైలోక్య పతయే త్రైలోక్య నిధయే శ్రీ మహావిష్ణు స్వరూపాయ
శ్రీ ధన్వంతరీ స్వరూపాయ శ్రీశ్రీశ్రీ ఔషధ చక్ర నారాయణ స్వాహా॥**

*(శ్రీ ధన్వంతరీ మహామంత్రం)*



| | | |
|---|---|---|
| **ధనత్రయోదశి** | : | **శ్రీ లక్ష్మీపూజ, ధన్వంతరీ పూజ** |
| **నరక చతుర్దశి** | : | **నరకాసుర సంహారం** |
| **దీపావళి** | : | **శ్రీ ధనలక్ష్మీ పూజ** |
| **పాడ్యమి** | : | **బలిపాడ్యమి, గోవర్ధన పూజ** |

(ధన త్రయోదశి నాడు శ్రీ ధన్వంతరీ పూజను చేయటం కొన్ని ప్రాంతాలలో చూడవచ్చు. క్షీరసాగర మధనం సమయంలో లక్ష్మీదేవి మరియు ధన్వంతరి ఒకే సమయంలో ఉద్భవించడం గమనార్హం.

మానవాళిని వ్యాధుల బారినుండి కాపాడే జ్ఞానాన్ని అందించడానికి స్వయంగా శ్రీ మహావిష్ణుమూర్తే 'శ్రీ ధన్వంతరి' అవతారమెత్తాడని పురాణ ప్రశస్తి.

దీపావళికి ముందువచ్చే త్రయోదశినాడు సాయంత్రం ఈశాన్యం దిక్కులో లేదా ఇంటి ముఖద్వారం వద్ద కానీ దీపాలు పెట్టి, 'శ్రీ ధన్వంతరి' కి పూజచేస్తే, ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించటమే కాకుండా, అకాల మృత్యువు నుండి కూడా కాపాడతాడు.

తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో శ్రీ ధన్వంతరి దేవాలయాలలో ఈ రోజు విశేష పూజలను నిర్వహిస్తారు.)

## మీ వృక్షం ఏది?

### 23. ధనిష్ఠా నక్షత్రం - జమ్మి చెట్టు

| | | |
|---|---|---|
| సంస్కృత నామం | : | **'శమి', 'పాపశమని'** |
| శాస్త్రీయ నామం | : | ప్రోసోపిస్ స్పిసిజర |
| ప్రాంతీయ నామం | : | జమ్మి చెట్టు, ప్రియదర్శిని |









**ఔషధ గుణాలు :**

1) జలుబు, దగ్గు, వాపులను తగ్గిస్తుంది.
2) శ్వాససంబంధ వ్యాధులు, ఆస్త్మాలను నయం చేస్తుంది.
3) కుష్టు, బొల్లి మొదలగు చర్మవ్యాధులను తగ్గిస్తుంది.
4) మొలలు, కళ్ల సమస్యలు, కీళ్ళ నొప్పులను కూడా నివారిస్తుంది.
5) గర్భస్రావం కాకుండా అరికడుతుంది.



అనర్థానికి మూలహేతువు పక్షపాతమే.

6) నులిపురుగుల్ని సమర్థవంతంగా నిర్మూలిస్తుంది.

7) కొన్నిరకాల మానసిక వ్యాధులను తగ్గిస్తుంది.

8) ఇంకా తేలు, పాముకాటులకు విరుగుడుగా పనిచేస్తుంది.

**విశేష గుణాలు :**

1) ఆధ్యాత్మికంగా.

> **శమీ శమయితే పాపం శమీ శత్రువినాశినీ।**
> **అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శినీ॥**

మహాభారతంలో పాండవుల అజ్ఞాతవాస సమయంలో శమీవృక్షం అర్జునుడి దివ్యాస్త్రాలను కాపాడిన వైనం మనందరికి సుపరిచితమే.

## 24. శతభిషా నక్షత్రం - కదంబం చెట్టు

| | | |
|---|---|---|
| సంస్కృత నామం | : | 'కదంబ', 'నీప', 'లలనప్రియ' 'కర్ణపూరక' |
| శాస్త్రీయ నామం | : | ఆన్తోసెఫాలస్ కదంబ |
| ప్రాంతీయ నామం | : | కదంబము, నీపము |






**ఔషధ గుణాలు :**

1) జ్వరము, చర్మవ్యాధులను తగ్గిస్తుంది.

2) రక్తహీనత, రక్తసంబంధ వ్యాధులను తగ్గిస్తుంది.

3) అధిక రుతుస్రావాన్ని క్రమబద్ధీకరిస్తుంది.

4) పొట్ట, పెద్ద ప్రేగులకు సంబంధించిన వ్యాధులను నయం చేస్తుంది.

5) గర్భాశయ సమస్యలను నివారిస్తుంది.

6) వీర్యకణాల వృద్ధికి తోడ్పడుతుంది.

**విశేష గుణాలు :**

1) కదంబ వృక్షాలలో, ఈ దేవతల చైతన్యం నిండి వుంటుంది. ఈ చెట్ల క్రింద జప, తప, ధ్యానాదులను చేయటం వల్ల, వారి అనుగ్రహం సంపూర్ణంగా లభిస్తుంది.

### శ్రీ మహాలక్ష్మీదేవి

**కదంబ వనవాసిని** కామితార్థ దాయినీ॥
ముదందేహి మునీంద్రనుతే మురహరి సహజాతే॥

### శ్రీ పార్వతీదేవి

సుధా - సింధోర్ మధ్యే సురవితపి వాటీపరివృతే
మణిద్వీపే **నీపోపవనవతి** చింతామణిగృహే
శివాకారే మంచే పరమశివ పర్యంకనిలయాం
భజంతి త్వాం ధన్యాఃకతిచ్చన చిదానందలహరీం-8 (సౌందర్యలహరి)

### శ్రీ లలితాదేవి

**కదంబ మంజరీ** క్లుప్త కర్ణపూర మనోహరా
తాటంక యుగళీభూత తపనోడుప మండలా - 8

మహాపద్మాటవీ సంస్థా **కదంబ వనవాసినీ**
సుధా సాగర మధ్యస్థా కామాక్షీ కామదాయినీ - 23

(శ్రీ లలితా సహస్రనామ స్తోత్రం)

### శ్రీ కృష్ణ పరమాత్మ

కర్ణలంబిత **కదంబ మంజరీ**, కేసరారుణ కపోల మండలం ।
నిర్మలం నిగమవాగగోచరం, నీలమానమవలోకయామహే॥ 2-31

(శ్రీకృష్ణ కర్ణామృతం)

*సూచన : ఔషధ గుణాలు సూచనమాత్రంగా ప్రస్తావించడం జరిగింది. వైద్యుని సంప్రదించిన పిదపనే వాటిని ఉపయోగించమనవి.*

(సశేషం)

---

### నాగులచవితి

దీపావళి అమావాస్య తర్వాత వచ్చే నాల్గవరోజు అనగా కార్తీక శుద్ధ చతుర్థినాడు నాగుల చవితి పండుగను జరుపుకుంటాము. నాగులచవితి మరుసటిరోజు నాగపంచమి జరుపుకుంటారు. నాగుల చవితిరోజు స్త్రీలు పుట్టలో పాలు పోస్తారు. నాగేంద్రస్వామికి తాము తెచ్చిన చలిమిడి, వడపప్పు, చిమ్మిరి, అరటిపళ్ళు, తాటి ముంజలు నైవేద్యాలుగా సమర్పిస్తారు. చెవిపోటుతో బాధపడేవారు, వినికిడి సమస్యతో బాధపడేవారు పాము తోకను ఒకసారి చెవిలో పెట్టించుకుని తిప్పించుకుని, పాముకి నమస్కరించి పూజిస్తారు. ఇలా చేస్తే వినికిడి సమస్య పరిష్కారమవుతుందని నమ్మకం.



బ్రతుకు లక్ష్యం మోక్షాన్ని సాధించడమే. - సమర్థ రామదాస స్వామి.